ప్రజాశక్తి

గురువారం 2 నవంబరు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

హస్తకళా ప్రదర్శనను ప్రారంభించి పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి కె.సునీత, కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్ఎలు విష్ణు, వెలంపల్లి తదితరులు

ప్రాచీన హస్త కళలకు ప్రాచుర్యం అవసరం

రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతీయ సాంస్కృతీ సాంప్రదాయలకు ప్రతిరూపాలైన ప్రాచీన హస్త కళలకు ప్రాచుర్యం కల్పించి ప్రజలకు చేరువ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రన్సిపల్ సెక్రటరి కె.సునీత అన్నారు. ఇందుకు క్రాఫ్ట్ బజార్లను నిర్వహించడం ద్వారా హస్త కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ, కేంద్ర జౌళిశాఖ డెవలప్‌మెంట్ కమిషనర్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పిన్నమనేని పాలిక్లిక్ రోడ్డులోగల సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి హస్తకళల ప్రదర్శన లేపాక్షి క్రాఫ్ట్ బజార్-2023 ను బుధవారం కె.సునీత, కలెక్టర్ ఎస్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా సునీత మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హస్త కళాకారులు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెంట్ సౌకర్యం కల్పించేలా క్రాఫ్ట్ బజార్లను నిర్వహిస్తోందన్నారు. ఈఏడాది క్రాఫ్ట్ బజార్ల నిర్వహణకు రూ.5 కోట్లను బడ్జెట్లో కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేతన్న నేస్తం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లను ఖర్చు చేస్తోందన్నారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ దేశంలోని 16 రాష్ట్రాలకు చెందిన 105 స్టాల్స్ ద్వారా వినియోగదారులను ఆకర్షించేలా హస్త కళారూపాలను ప్రదర్శిస్తున్నారన్నారు. హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యంరెడ్డి. చైర్మన్ బి.విజయలక్ష్మి ఇడి ఎం.విశ్వ లేపాక్షి, ఒఎస్‌డి ఐవి లక్ష్మినాద్, మేనేజర్ ఎం.సురేష్, హ్యాండిక్రాఫ్ట్స్ ప్రమోషనల్ ఆఫీసర్ యం.సువర్చల, మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఎండేదెంత..! పండేదెంత..!!

- అయోమయంలో రైతులు
- వర్షాభావానికితోడు కాల్వల్లో తగ్గిన నీటి లభ్యత

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

అక్టోబర్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి లభ్యత తగ్గడం వంటి కారణాలతో కాల్వల శివారు భూములకు సాగునీరు అందడం లేదు. దీంతో కృష్ణాజిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో వేలాది ఎకరాల్లో వ్యవసాయ భూములు బెట్టకు వచ్చి నెర్రలిచ్చాయి. దిగుబడులు తగ్గి పెట్టుబడులు చేతికిరావని రైతులు, కౌలు రైతులు వాపోతున్నారు. పండేది ఎంతో... ఎండేది ఎంతో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావ పరిస్థితులను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించిన ప్రభుత్వం...కళ్లెదుటే వర్షాభావం, కాల్వల ద్వారా సాగునీరు అందక పంటలు దెబ్బతిని నష్టపోతున్న జిల్లాలోని డెల్టా, సెమీడెల్టా ప్రాంతాల్లోని కౌలు రైతులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టలేదనే విమర్శలు వస్తున్నాయి.

కంకిపాడు మండలం ఉప్పులూరుకు చెందిన వణుకూరి సత్యనారాయణ ఆ గ్రామంలోని రైలు కట్టకు సమీపంలో రెండెకరాల భూమిని కౌలుకు తీసుకుని వరి సాగు చేపట్టాడు. అయితే నెల రోజులుగా నీరందకపోవడంతో కంకి పాలుపోసుకునే దశలో ఉన్న వరి పంట ఎండిపోయింది. ఈ గ్రామానికే చెందిన మరో కౌలు రైతు మాగంటి దుర్గారావుకు చెందిన మూడెకరాల పంట ఎండిపోయింది. గ్రామంలో ఈ రైతుల ఇద్దరి సమస్యే కాదు.. అక్టోబర్లో చోటు చేసుకున్న వర్షాభావ పరిస్థితులు, పంట కాల్వలకు అవసరమైన నీరు రాకపోవడంతో ఉప్పులూరు గ్రామం రైల్వే కట్టకు సమీపంలో పాలుపోసుకునే దశలో ఉన్న 125 ఎకరాల వరి పంట పొలాలు బెట్టకువచ్చి నెర్రలిచ్చాయి. కోడూరు మండలం హంసలదీవి, మందపాకల, లింగారెడ్డిపాలెం, నాగాయలంక మండలం గుల్లలమోద, కమ్మనమోల, సంగమేశ్వరం, దీనదయాళపురం, దిండి తదితర గ్రామాల్లో నాట్లు వేసి 45 రోజుల దశలో ఉన్న వరి పొలాలకు నీరందక ఎండుతున్నాయి. కోడూరు మండలంలో 750 ఎకరాలు, నాగాయలంక మండలంలో వెయ్యి ఎకరాలకుపైగా వరి పొలాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో పంటలకు పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. గుడ్లవల్లేరు, పెడన, బంటుమిల్లి తదితర మండలాల్లోని కాల్వల శివారు భూముల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

వర్షం రాదు..కాల్వల నీరు అందదు

ఖరీఫ్ సీజన్ (జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలం)లో కురిసిన వర్షపాతాన్ని ప్రామాణికంగా తీసుకుని కరువు మండలాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తోంది. ఈ మూడు నెలల కాలంలో జిల్లాలోని 22 డెల్టా మండలాలు, మూడు సెమీ డెల్టా ఏలూరు కాల్వ కింద కొంత మెట్ట, మరికొంత మాగాణి ఉన్న (గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు) మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. 645.4 మిల్లీ మీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా, 769.2 మిల్లీమీటర్లు అంటే 19.2 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. కృష్ణాజిల్లాలో 3 లక్షల 87 వేల 574 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అక్టోబర్లో 182.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 45.2 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. 75.6 శాతం తక్కువగా వర్షపాతం నమోదైంది. దీంతో అక్టోబర్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రకాశం బ్యారేజీ నుంచి కాల్వలకు నీటి విడుదల తగ్గిపోవడంతో కాల్వల శివారు భూములకు నీరందని పరిస్థితులు నెలకొన్నాయి. ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టిన రైతులు కళ్లెదుటే కొన్ని ప్రాంతాల్లో ఎండుతున్న పంటలను రక్షించుకునేందుకు ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. కాల్వలకు దూరంగా ఉన్న పొలాలకు నీటిని తరలించేందుకు టూబులు వినియోగిస్తున్నారు. ఎకరాకు ఒక్కో నీటి తడికి రూ.1000 నుండి రూ.2 వేలు అదనంగా ఖర్చు చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కాల్వల్లో కొద్దిపాటి నీరు కూడా లేకపోవడంతో ఇంజన్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ఉండడంలేదు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పంచకర్ల రంగారావు, ఎపి కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి

వర్షాభావ పరిస్థితులకు తోడు సరిపడా నీరందక కాల్వ శివారు పంట పొలాలు ఎండుతున్నాయి. దీంతో వరి దిగుబడులు తగ్గిపోతాయి. పూర్తిగా పంటలు దెబ్బతిని, దిగుబడులు తగ్గి నష్టపోయే రైతులను, కౌలు రైతులు ఆదుకోవాలి. నీరందక దెబ్బతిన్న పంటలు వివరాలను సేకరించాలి. పంటల పరిరక్షణకుకు కాల్వల ద్వారా నీరందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

జిజిహెచ్‌లో నూతన ఇఎండి ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని కొత్త ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో అత్యవసర చికిత్సకు అదనపు సౌకర్యాలు కల్పించే క్రమంలో కొత్తగా మరో 12 పడకల అత్యవసర చికిత్సా విభాగం (ఈఎండీ) అందుబాటులోకి వచ్చినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బుధవారం జీజీహెచ్‌లో రాష్ట్ర ప్రణాళికాబోర్డు వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. డీఎస్‌వీఎల్ నరసింహం తదితరులతో కలిసి కలెక్టర్ డిల్లీరావు నూతన అత్యవసర చికిత్సా విభాగాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే జీజీహెచ్‌లో 16 పడకలతో రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించే సౌకర్యం ఉందని, ఇప్పుడు ఈ సేవల విస్తరణలో భాగంగా మరో 12 పడకలతో విభాగం ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కేంద్రం ద్వారా ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించవచ్చన్నారు. ఇక్కడ స్టెబిలైజేషన్ కోసం అవసరమైన నిపుణులైన వైద్య బృందం, సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవల్లో విజయవాడ జీజీహెచ్ ప్రథమ స్థానంలో ఉందని, ఇందుకు సమర్థవంతులైన వైద్య బృందం కృషి కారణమని కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. కె.సుధాకర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.డి.వెంకటేష్, ఈఎండీ ఇన్‌ఛార్జ్ డా.కేఏఎస్ నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర విభాగాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్ఎ విష్ణు తదితరులు

మతిస్థిమితంలేని యువతిపై సామూహిక అత్యాచారం

- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన
- గర్భవతిని చేసిన ఆరుగురిపై కేసు

ప్రజాశక్తి - తిరువూరు :

మతిస్థిమితం లేని ఓ యువతిపై ఆరుగురు యువకులు సామూహిక అత్యాచారం చేసి అరు నెలల గర్భవతి చేసిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం ముస్టికుంట్లలో వెలుగుచూసింది. సేకరించిన వివరాల ప్రకారం. ముస్టికుంట్లకు చెందిన కొండా వెంకటేశ్వరరావు, వెంకటమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వీరిలో 25 ఏళ్ల పెద్ద కుమార్తెకు మతిస్థిమితం సరిగా లేదు. ఇటీవలే ఆమె తల్లి మరణించింది. తండ్రికి పక్షవాతం రావడం, ఆమె చెల్లికి పెళ్లవడంతో తమ్ముడు సాయిబాబు హోటల్ పనిచేస్తూ తండ్రిని, అక్కను పోషిస్తున్నాడు. కటిక పేద కుటుంబంలో పుట్టిన మతిస్థిమితంలేని యువతి రోజూ సాయంత్రం 6.30 గంటల సమయంలో బహిర్భూమి నిమిత్తం బయటకు వెళుతుంది. ఆసమయంలో (మిగతా 6లో)

సిపిఎం సీనియర్ నేత బసవయ్యకు మాతృ వియోగం

పాటూరు, వై.నరసింహారావు నివాళి

ప్రజాశక్తి - మొవ్వ : కృష్ణాజిల్లా మొవ్వ మండలం నిడుమోలు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మద్దుల బసవరావుకు మాతృ వియోగం కలిగింది. బసవరావు మాతృమూర్తి, సిపిఎం అభిమానిగా పార్టీ బలోపేతానికి తనవంతు కషి చేసిన మద్దుల నాగ మల్లమ్మ (94) వయోభారంతో బుధవారం తెల్లవారుజామున నిడుమోలులోని స్వగహంలో కన్నుమూశారు. సిపిఎం సీనియర్ నాయకులు, నిడుమోలు మాజీ శాసన సభ్యులు పాటూరు రామయ్య తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నాగ మల్లమ్మ భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, యద్దనపూడి మధు, ఘంటసాల మండల నాయకులు వాకా రామచంద్రరావు తదితరులు కూడా సందర్శించి నివాళులర్పించారు. పార్టీకి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. బసవయ్యతోపాటు కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిపిఎం మొవ్వ మండల నాయకులు ఉప్పలపు వెంకటాద్రితోపాటు కొనకళ్ళ రాంబాబు, డొక్కు వడ్డికాసులు, పామర్తి శ్రీను, అభిమానులు జొన్నలగడ్డ భాస్కరరావు, వై.కొండ, అర్జున్‌రావు నివాళి అర్పించారు.

మల్లమ్మకు నివాళి అర్పిస్తున్న పాటూరు రామయ్య తదితరులు

అగ్ని ప్రమాదాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న రమేష్

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని ఆస్టర్ రమేష్ అమరావతి ఆసుపత్రిలో మూడు రోజుల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గత రెండు రోజుల నుండి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఆర్పటానికి వాడే పరికరాలను ఎలా ఉపయోగించాలి మొదలగు అంశాలపై ఫైర్ ఆఫీసర్ మహబూబ్ ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.బాల భాస్కరరావు, పిల్లి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో యుటిఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం జిల్లా కార్యదర్శి పి.భవాని అధ్యక్షతన ఘనంగా జరిగింది. యుటిఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ నూతన అధ్యక్షులుగా టి.బాల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా పిల్లి సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక నియామక పత్రాన్ని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు, ఎన్నికల అధికారి డి.అపర్ణ అందజేశారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి బిసిహెచ్ వి.సూర్యనారాయణ వ్యవహరించారు. రెడ్డిగూడెం మండల శాఖ గౌరవాధ్యక్షులుగా డి.ప్రకాష్, ఉపాధ్యక్షులుగా కట్టా విజయ్ కుమార్, డి.విజయలక్ష్మి కోశాధికారిగా కట్టా రవిబాబు కార్యదర్శులుగా ఎస్కె హసీనా, ఎం.చంద్రు, ఎ.వేణుబాబు, వల్లెపు శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు, ఆడిటర్గా అలవాల భిక్షాలు జిల్లా కౌన్సిలర్లుగా బి.అర్జునరావు, జి.ఎస్తేరు రాణి కగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు మచ్చా శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు డి.అపర్ణ, జిల్లా కార్యదర్శులు పటాపంచల భవాని, బిసిహెచ్వి.సూర్యనారాయణ ఉమ్మడి కష్ణా పూర్వ గౌరవ అధ్యక్షులు డి.శ్రీనివాస రెడ్డి, ఎం.బాలకోటేశ్వరరావు, మల్లాది తిరుపతిరావు అధిక సంఖ్యలో మండల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ప్రజా రక్షణ భేరి సభను విజయవంతం చేయండి

జగ్గయ్యపేటలో కరపత్రాలు పంపిణీ

మైలవరంలో...

జగ్గయ్యపేట: కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా విజయవాడలో ఈనెల 15న జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దంతాల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మోడల్ కాలనీ నందు బుధవారం ప్రజారక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. విజయవాడలో నిర్వహించే భారీ బహిరంగ సభకు అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పాల్గొంటారని కాబట్టి ఈ యొక్క బహిరంగ సభలో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, జె.వెంకటరావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం నూజివీడు రోడ్, విజయవాడ రోడ్డులలో వ్యాపార దుకాణాలకు వెళ్లి కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గాన నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావు రమేష్ బాబు, మండల నాయకులు సిహెచ్.సుధాకర్, పత్తిపాటి జ్యోతి, రావుల సుబ్బారావు, పాల్గొన్నారు. **వత్సవాయి :** 15న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు కోరారు. విజయవాడలో జరిగే మాకినేని బసవ పున్నయ్య స్టేడియం సింగ్ నగర్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. వత్సవాయి మండలం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

గంపలగూడెం : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని పార్టీల నాయకులతో స్థానిక తహశీల్దార్ జి.బాలకృష్ణ రెడ్డి సమావేశమయ్యారు. బుధవారం సాయంత్రం తన ఛాంబర్‌లో మండలంలో ఉన్న అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు చెప్పారు. అందులో ఏమైనా తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలని తహశీల్దార్ వివరించారు.

మూడో రోజు ఆదాయం రూ.2.78 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి మహామండపం ఆరవ అంతస్తులో మూడవరోజు బుధవారం దుర్గమ్మ హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మూడవ రోజు హుండీలను లెక్కించగా నగదు: రూ.2,78,28,703 లు, బంగారం: 265 గ్రాములు, వెండి: 10 కేజీల 700 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. అయితే అక్టోబర్ 30వ తేదీ మొదటి రోజు హుండీల లెక్కింపులో నగదు రూ.2,58,64,740లు, 31 వ తేదీ రెండవ రోజు నగదు రూ.3,36,60,500లు, మూడవ రోజు నవంబర్ 1వ తేదీన నగదు రూ.2,78,28,703 లభించింది, అయితే మొత్తంగా మూడు రోజులపాటు హుండీల లెక్కింపు ద్వారా దుర్గగుడికి ఆదాయం రూ.8,73,53,943 ఆదాయం లభించింది. ఇక ఆన్‌లైన్‌లో ఈ - హుండీ ద్వారా రూ.1,97,207లు విరాళంగా వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

విదేశీ కరెన్సీ ద్వారా : యుఎస్ఏ - 351 డాలర్లు, హాంకాంగ్ - డాలర్లు, కెనెడా - 80 డాలర్లు, ఆస్ట్రేలియా - 50 డాలర్లు, యూరో - 10 యూరోలు, సింగపూర్ - 7 డాలర్లు, న్యూజిలాండ్ - 20 డాలర్లు, చైనా - 1 యువన్, మలేషియా- 5 రింగెట్లు, ఒమాన్ - 300 బైసాలు, క్వతార్ - 1 రియాల్, యుఏఇ- 180 దిర్హామ్స్, కువైట్ - 6 దినార్లు భక్తులు సమర్పించారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దుర్గగుడి ఆలయ కార్యనిర్వాహ ణాధికారి కె.ఎస్.రామరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, దేవా దాయ శాఖ అసిస్టెంట్ కమిష నర్ శాంతి, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న సామినేని వెంకట కృష్ణ

మూడు వ్యవస్థలు సమన్వయంతో ముందుకు : వెంకట కృష్ణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రజా ప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా వాలంటీర్లు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు సమన్వ యంతో పనిచేయాలని యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. పట్టణంలోని 15వ సచివా లయం తొర్రగుంటపాలెంలో వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లతో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తొర్రగుంట పాలెంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మ్ తదితర అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టామని తెలిపారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అవస రమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. పట్టణ సచివాల యాల కన్వీనర్ నరేంద్ర, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

రూ.20 స్టాంపు నిలిపేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాక కాంతారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మెజారిటీ బార్ అసోసియేషన్ సభ్యులు ఈ నెల 2 నుండి 6 వరకు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వారు ప్రవేశ పెట్టిన రూ.20 స్టాంప్ తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళనలో భాగంగా జగ్గయ్యపేట బార్ సభ్యులు విధుల బహిష్క రణకు పిలుపునిస్తూ తీర్మానం చేశారు. కాబట్టి న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎం.ఆంజనేయులు న్యాయవాదులు జె.శ్రీనివాస రావు, కరిసే రత్నబాబు, బిక్షమయ్య పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు

వన్‌టౌన్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి తదితరులు

రాష్ట్రం అవతరణకు తన ప్రాణాలు అర్పించిన మహా నేత పొట్టి శ్రీరాములు అని వక్తలు కొనియాడారు. బుధవారం ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు మండలాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు పలు పార్టీలు, సంఘాలు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,తూర్పు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దేవినేని అవినాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వెలంపల్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సుబ్బారాయుడు,కొనకళ్ళ విద్యాధర రావు,పలువురు ఘనంగా నివాళులర్పించారు. **నందిగామ :** పురపాలక సంఘ కార్యాలయములో మున్సిపల్ కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పాకలపాటి కష్ణ, కో-ఆప్షన్ మెంబర్ దాసు, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీ సెంటర్‌లో పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరావు, కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం, మరెందరో నాయకుల పోరాట ఫలితంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం మండల పరిషత్తు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోలగాని తిరుపతిరావు, సొసైటీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి, ముచ్చనపల్లి సర్పంచ్ దేవల్ల జమలయ్య, మండల తహశీల్దార్ పాల్, ఎంపిడిఒ విష్ణు ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ నరసింహరావు, పంచాయతీ కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ జి.బాలకృష్ణ రెడ్డి, పెనుకొలను లైబ్రేరీలో ఇన్చార్జి లతాశ్రీ, కనుమూరు జడ్.పి.హెచ్.ఎస్ పాల్గొన్నారు. **తిరువూరు :** రూరల్, పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటానికి ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, నగరపంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరి బాయిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, నగర పంచాయతీ కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, ఏరువ ప్రకాష్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **వత్సవాయి :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొలుసు రమాదేవి అధ్యక్షతన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు యేసుపోగు దేవమణి, దబ్బాకుపల్లి గ్రామ సర్పంచ్ కొట్టే చిన్న నాగేశ్వరావు (నగేష్), కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బి.రాజు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఇ, సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జమ్మి చెట్టు సెంటర్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తనయులు, నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 నుంచి నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు విజయవాడలో వైఎస్సార్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో...

జగ్గయ్యపేటలో

సమగ్ర ఓటరు జాబితాకు సహకరించాలి : కలెక్టర్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, నమోదుకు అన్ని రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తూ పారదర్శక ఓటరు జాబితా తయారీలో భాగస్వామ్యం కావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కోరారు. బుధవారం ఆయన తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ లు, తహశీల్దార్, ఆర్డిఓ కార్యాలయాల వద్ద ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాను ప్రజల పరిశీలనార్థం ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాలలో ఫారం 6, 7, 8 ప్రింటింగ్ ఫారాలు ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. అలాగే, నవంబర్ 4, 5 వ తేదీలలో డిసెంబర్ 2, 3 వ తేదీలలో ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శిబిరాలను పోలింగ్ బూత్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లు క్యాంపెయిన్లు నిర్వహించడం జరుగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు, తప్పిదాలు ముద్రించబడినా, జాబితాలో ఉన్న వారు ఏవైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా, అనర్హులైన ఓటర్ల వివరాలను సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకువచ్చి ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయటంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, ఎలక్షన్ సెల్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మెండు సురేష్, డిప్యూటీ తహశీల్దార్ ఎం.వి శ్యామనాథ్, వైసిపి ప్రతినిధి షేక్ సలార్ దాదా, సిపిఎం ప్రతినిధులు వై నరసింహారావు, కొడాలి శర్మకాంగ్రెస్ ప్రతినిధి టి.చంద్రశేఖర్, బిజెపి ప్రతినిధి పంతం గజేంద్ర, టిడిపి ప్రతినిధి బత్తిన దాస్, బాషా, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-మోపిదేవి: ఇటీవల కాలంలో మరణించిన వైసిపి నేతల కుటుంబాలను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు బుధవారం పరామర్శించారు. రైతు విభాగం మోపిదేవి మండల కన్వీనర్ కేశాని రాంబాబు సోదరుడు కేశాని వెంకటేశ్వరరావు గుండెపోటుతో మంగళవారం మరణించగా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో కేశఖండనశాలలో పనిచేస్తున్న అవనిగడ్డ బ్రహ్మం తల్లి రత్నకుమారికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వైసిపి మండల అధ్యక్షులు, సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు చోడాబత్తిన పూర్ణచంద్రరావు, నందిగం అభిషేకరావు, కారుమూరి నాగేశ్వరరావు, దివి మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ లింగం జగదీష్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యవసాయానికి తొమ్మిది గంటలు విద్యుత్

ప్రజాశక్తి-చల్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు వ్యవసాయానికి తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు విద్యుత్ శాఖ డిఇఇ పులి శివ నాగేశ్వరరావు బుధవారం ప్రకటించారు. చల్లపల్లి సబ్ డివిజన్ పరిధిలోని చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల్లో ఉన్న రైతాంగానికి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తును ఉదయం 8:30 నిమిషాల నుంచి సాయంత్రం 5:30 నిమిషాల వరకు నిరంతరాయంగా సరఫరా చేస్తున్నట్లుగా వివరించారు. అప్పుడప్పుడు ఓవర్ లోడ్ కారణంగా విద్యుత్ సరఫరాలో కొద్దిసేపు, అరగంట అంతరాయం మినహా తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందిస్తున్నామని డిఇఇ శివనాగేశ్వరరావు ప్రకటించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే వ్యవసాయానికి విద్యుత్తు తొమ్మిది గంటల పాటు అందిస్తున్నట్లు తెలిపారు.

రైతులకు రవాణా ఛార్జీలు చెల్లింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-మోపిదేవి: కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామానికి చెందిన సుమారు 400 మంది రైతులకు పిఎసిఎస్ ద్వారా రావాల్సిన హమాలీ రవాణా ఛార్జీలు దారి మళ్లింపుపై ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై అధికారులు స్పందించారు. రైతులకు సొసైటీ సిబ్బంది రవాణా ఛార్జీల సొమ్మును చెల్లిస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ అధికారిణి హెప్సిబారాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యాత్ర చేసే అర్హత ఎంఎల్ఎకు లేదు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

నియోజకవర్గంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలపై దాడులు చేస్తూ వివక్షకు గురి చేస్తూ సామాజిక సాధికార యాత్ర చేయడానికి అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు అర్హత లేదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారం చేపట్టగానే ఇళ్ల స్థలాల పేరుతో ఎన్నో ఏళ్లుగా దళితులు పండించుకుంటున్న భూములు తీసుకోవాలని చూడగా రైతులు కోర్టును ఆశ్రయించగా ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారన్నారు. ఎస్సీ సర్పంచులపై వివక్ష చూపుతూ వారితో కన్నీరు పెట్టించిన ఘనత అవనిగడ్డ ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. చింతలమడ ప్రమాద బాధితులైన ఎస్సీలపై కూడా వివక్షత చూపి వారికి ప్రమాద పరిహారం రాకుండా అడ్డుకున్న ఘనత కూడా ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. అనంతరం టిడిపి పోరాట ఫలితంగా తప్పనిసరి పరిస్థితుల్లో చింతలమడ బాధితులకు ఒక్కొక్కరికి రూ.3 లక్షలు పరిహారం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

దళితులపై చిన్న చూపు చూసే ఎమ్మెల్యేకు సామాజిక సాధికార యాత్ర చేసే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. గత నెలలో కే కొత్తపాలెం గ్రామంలో ముగ్గురు గిరిజన మహిళలపై వైసీపీకి చెందిన మతి రాజా చంద్ దొంగతనం మోపి వారిని చిత్రహింసలు పెడితే బెయిల్ ఇప్పించి జైలు నుండి ఇంటికి తీసుకొని వచ్చారన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ఈ నెలలో మోపిదేవి, కంకిపాడు, బంటుమిల్లి, గుడ్లవల్లేరు మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 3వ తేదీన అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవి మండల కేంద్రం, 10వ తేదీన పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు, 17వ తేదీన పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి, 24వ తేదీన గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు మండల కేంద్రాలలో శుక్రవారం ఉదయం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆ రోజున జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా అధికారులందరూ మండల కేంద్రానికి వస్తారన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరిస్తారని, అనంతరం జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి శాఖలకు సంబంధించిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమం గురించి ప్రజలందరికీ తెలిసేందుకు వీలుగా మండలంలో దండోరా, వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయవలసినదిగా సంబంధిత మండల అధికారులకు కలెక్టర్ సూచించారు.కావున ఆయా మండలాల్లోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ కోరారు.

అందుబాటులోకి ఐదు ఫ్రీజర్ బాక్సులు

ప్రజాశక్తి-గుడివాడ

మానవత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో భూషణగుళ్లకు చెందిన సూరపనేని రామకోటేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు సూరపనేని రాజేంద్రప్రసాద్, బొమ్ములూరుకు చెందిన లింగం బుచ్చయ్య, లింగం బుజ్జిమాంబల జ్ఞాపకార్థము కుమారులు లింగం నాగభూషణం, లింగం జానకి రామ ప్రసాద్‌లు దాతలు బహూకరించిన రెండు ఫ్రీజర్ బాక్స్‌లను బుధవారం ప్రారంభించారు. తొలుత ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవిరినేని నాగ దుర్గాప్రసాద్, కుందన దంపతుల కుమార్తె చిరంజీవి అవిర్నేని ఆర్వి రెండవ పుట్టినరోజు సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడకు రూ.25వేలు, బిఎస్ఎన్ఎల్ ప్రసాద్ రూ.10వేలు వితరణగా అందజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ ఆధ్వర్యంలో 5 ఫ్రీజర్ బాక్సులు,

శాంతిరథము ఒకటి అందుబాటులో ఉన్నాయని, కావలసిన వారు పొట్లూరి వీర శేషగిరిరావు 9440059981, దండమూడి జయలక్ష్మి 9701764344, ఉప్పలపాటి మారుతీ ప్రసాద్ 9848183895, పిన్నమనేని వేణుగోపాల్ 8886419157, దోనేపూడి సరస్వతి 9441309618లకు సంప్రదించాలని సంస్థ గుడివాడ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దండమూడి జయలక్ష్మి, దోనేపూడి సరస్వతి కోరారు.

మాన్యవర్‌లో నూతన వస్త్రాల శ్రేణి

ఎక్స్‌క్లూజివ్ పురుషుల ఫ్యాషన్ వేర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రానున్న పండుగలు, వివాహాది శుభకార్యాలు సందర్భంగా మాన్యవర్ షోరూమ్‌లో ప్రత్యేక బ్రాండెడ్ వస్త్రాలను ఆవిష్కరించినట్లు షోరూమ్ నిర్వాహకులు వేదాంత్ తెలిపారు.



ఎం.జి.రోడ్డులోని మాన్యవర్ షోరూమ్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివరాలను తెలియచేశారు. పురుషుల ఫ్యాషన్ సెలబ్రేషన్స్ బ్రాండ్‌గా మాన్యవర్ ఎంతో ప్రఖ్యాతి చెందిందని తెలిపారు. రానున్న పెళ్లిళ్ళు, శుభ కార్యాలు పండుగల సందర్భంగా ఉత్సత్తులను మరింత మందికి చేరువచేసేందుకు సరికొత్త ప్రచారాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. సంప్రదాయ వస్త్రాలతో పాటు కుటుంబ విలువలను పెంపొందించే విధంగా వస్త్రాలను అందించడంలో మాన్యవర్‌కు మంచి పేరు ఉందని తెలిపారు. నూతన ప్రచారంలో భాగంగా సినీ హీరో రామ్ చరణ్‌తో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారని తెలిపారు.

గోశాలలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: నూజివీడు రోడ్డులోని ఏపూరులో ఉన్న కృష్ణశ్రీ గోకులం (గోశాల)లో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది.

చుట్టుపక్కల ఆకతాయి యువకులు బాణసంచ కాల్చటమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. శ్రీకృష్ణుడు దేవాలయంపై కప్పు పూర్తిగా దగ్ధమైంది. ఆవులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా రక్షించారు. ఎలక్ట్రికల్ వర్క్ మొత్తము ప్రమాదంలో తగలబడిపోయింది. సుమారు 6 లక్షల రూపాయల నష్టం జరిగిందని గోశాల నిర్వాహకులు గొట్టిపాళ్ల శ్రీనివాసచార్యులు తెలిపారు. హనుమాన్ జంక్షన్ ఫైర్ ఆఫీసర్ గరికపాటి రామ్మోహన్‌రావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి హుటాహుటిన వెళ్లి మంటలను అదుపు చేశారు.

డిటిపిలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఆత్కూరు స్వర్ణ భారతి ట్రస్ట్ యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి ఉచిత శిక్షణా కేంద్రంలో డిటిపి ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ లో ఉచిత శిక్షణ పొందేందుకు కృష్ణాజిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేంద్రం డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 13 నుంచి డిటిపి నవంబర్ 15 నుంచి ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు తెల్ల రేషన్ కార్డు పదవ తరగతి చదివిన గ్రామీణ ప్రాంత నేపథ్యమున్న యువతి యువకుల అర్హులని తెలిపారు అదే విధంగా డిసెంబర్ లో జ్యూట్ బ్యాగుల తయారీ బ్యూటీషియన్ కారు డ్రైవింగ్ లో ఉచిత శిక్షణలు ప్రారంభమవుతాయని తెలిపారు అర్హత కలిగిన ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన యువతీ యువకులు స్వయంగా శిక్షణా కేంద్రానికి విచ్చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలో ఉచిత హాస్టల్, భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9398804633, 9440772382. నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఫెవికాల్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఫర్నిచర్ పునరుద్ధరణకు సంబంధించి ఫెవికాల్ సరికొత్తగా రెలామ్ నూతన ప్రాజెక్ట్‌తో లభ్యమవుతుందని సంస్థ రీజనల్ హెడ్ ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చాలా మంది పండుగలు, ఇతర శుభ కార్యాలు సందర్భంగా గోడలకు రంగులు వేసి అందంగా అలంకరిస్తారన్నారు కాని ఫర్నిచర్‌ను మాత్రం పూర్తిస్థాయిలో పట్టించుకోరని తెలిపారు. చాలా చోట్ల ఫర్నిచర్ పాడైపోయి పగిలిపోయి ఉంటుందని అన్నారు. అయితే ఫెవికాల్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన రెలామ్‌సొల్యూషన్ ఫర్నిచర్ పునరుద్ధరణకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈసొల్యూషన్‌కు ఎటువంటి వాసన ఉండదని, ఇది ఉపయోగించడం చాలా సులభమని అన్నారు.

పేదలకు అండగా వైఎస్ఆర్ బీమా

చెక్కును అందచేస్తున్న కార్పొరేటర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేద ప్రజలకు అండగా వైఎస్సార్ బీమాను సిఎం జగనన్న ప్రభుత్వం అమలు చేస్తోందని 45వ డివిజన్ కార్పొరేటర్ మాధురి లావణ్య చెప్పారు. బుధవారం స్థానిక 45వ డివిజన్లో మృతి చెందిన స్వర్గం అంజలి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను కార్పొరేటర్ మాధురి లావణ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలకు భరోసా కల్పించేలా వైఎస్ఆర్ బీమా పథకాన్ని జగనన్న ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో తాము ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కష్టి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తా.వాసు, సిహెచ్.లక్ష్మణ, ముత్యాల రాంబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించిన బాలు, తదితరులు

ప్రజాశక్తి - మైలవరం : మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుధవారం మహిళలకు, యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. స్థానిక నూజివీడురోడ్‌లోని మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఈ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ బాలు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్నాలజీ అనేది చాలా అవసరమని స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ 45 రోజులు ఉంటుందని కంప్యూటర్ బేసిక్స్, ఎంఎస్ వర్డ్, పవర్ పాయింట్, ఎక్సెల్ కోర్సులను ఉచితంగా నేర్పించడం జరుగుతుందని మదర్ థెరిసా ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోస్ట్ అడ్వైజర్ జమిల్ రెడ్డి, సూర్యనారాయణ, దునకా ప్రసాద్, భాను, విజయ్ కుమార్ రెడ్డి, నాగిరెడ్డి, వీరాచారి విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా దీపావళి

అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచుతున్న దృశ్యం

ప్రజాశక్తి - తిరువూరు : గ్రీన్ క్రాకర్స్ మాత్రమే వినియోగించి, పర్యావరణ హితంగా దీపావళి పండుగ జరుపుకోవాలని జనవిజ్ఞాన వేదిక (జెవివి) తిరువూరు మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాణాసంచాని వివిధ సందర్భాల్లో ఎక్కువగా వినియోగిస్తే వచ్చే నష్టాలను వివరిస్తూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను బుధవారం మండలంలోని గానుగ పాడులో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబ్ద కాలుష్యం వల్ల పిల్లలకు, వద్ధులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధి ఎం.రాంప్రదీప్ పాల్గొన్నారు.

కెకె వృద్ధాశ్రమంలో అన్నదానం

కెకె వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలంలోని మాగల్లు కెకె వృద్ధాశ్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోవెలమూడి సురేష్ కుమార్ కుమారులు కోవెల మూడి శివకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం ఆశ్రమ నిర్వాహకులు, పార్లమెంట్ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కొండల తవ్వకాలపై హైకోర్టులో పిల్

పిల్ వేసిన కాపీలు చూపిస్తున్న న్యాయవాది జై భీమ్ శ్రీనివాస్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ, పరిటాల గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 801లో కొండలపై విచక్షణారహితంగా ఎక్కువ కొండల తవ్వకాలు జరుగుతున్న దానిపై బుధవారం హైకోర్టులో పిల్ నెంబర్ 173/2023 ఫైల్ చేసినట్లు తెలిపారు. న్యాయవాది జైభీమ్ శ్రీనివాస్ తెలిపారు. పిటిషన్ తరపున ప్రముఖ న్యాయవాది జైభీమ్ శ్రీనివాస్ బుధవారం ప్రకటన ద్వారా తెలుపుతూ వాదనలు వినిపించడంతో వాదనలతో ఏకీభవించిన హైకోర్టు వారు అందులో ఉన్న ప్రతి వాదులకు మైనింగ్, పోలీసు డిపార్ట్మెంట్ వారికి నోటీసులు జారీ చేయమని ఆదేశించారన్నారు. సదరు పిల్‌లో మైనింగ్ డిపార్ట్మెంట్ వారు 93 మందికి ఇచ్చిన లీజు పర్మిషన్‌ను రద్దుచేయాలని అడిగినట్లు శ్రీనివాస్ తెలిపారు.

సిసి రోడ్ల ప్రారంభం

అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు

ప్రజాశక్తి - కంచికచర్ల : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల పట్టణంలో మండల పరిషత్ నిధులు, ఇతర నిధులు రూ.65 లక్షల అంచనా వ్యయంతో ఇందిరా కాలనీ - నవభారత్ కాలనీల్లో, పూర్తిచేసిన సిసి రోడ్లను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు బుధవారం శిలాఫలకాలు ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో కంచికచర్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కత నిశ్చయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎంపిపి బషీర్, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఏఈ రవికుమార్, గ్రామ కార్యదర్శి మీర్జావలి, తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలు పంపిణీ

ఉపకరణాలు పంచుతున్న దృశ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సమాజ సామాజిక బాధ్యత సిఎస్ఆర్‌లో భాగంగా, విజయవాడకు చెందిన కెబిఎన్ జూనియర్ కాలేజీ యాజమాన్యం నేడు మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు ఇరవై వేల రూపాయలు విలువ చేసే గణిత అభ్యసన ఉపకరణాలను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాక్ ఫెల్లర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల గణిత విభాగాధిపతి కల్మా బేగం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, యీ ఉపకరణాలు గణితంలో మంచి అనుభవం కలిగిన అధ్యాపకుల మార్గదర్శకత్వంలో తయారు చేయించామని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీహరి మాట్లాడారు. పాఠశాల హెచ్.యమ్ రాక్ ఫెల్లర్ కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వహణాధికారి కప్పగంతుల రామకృష్ణ, సిబ్బంది పసుపులేటి స్వరూప, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి

మాట్లాడుతున్న వెంకటప్పయ్య

ప్రజాశక్తి - గంపలగూడెం: 2024 మార్చిలో జరగనున్న ప్రతిపరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని నందిగామ డివైఇఒ ఎం.వెంకటప్పయ్య తెలిపారు. బుధవారం ఆయన వార్షిక తనిఖీలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. పాఠశాల ప్రారంభం నుండి ముగింపు వరకు వెంకటప్పయ్య పాఠశాల రికార్డులతో పాటు మధ్యాహ్న భోజనం, పర్యావరణ పరిస్థితులు, విద్యార్థుల సామర్థ్య తదితర అంశాలను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై వెంకటప్పయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధానికి సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి - నందిగామ : యుద్ధానికి పసుపు సైనికులు సిద్ధం కావాలని నందిగామ మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో కాకాని నగర్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు, పోలింగ్ బూత్ ఏజెంట్లు పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సమావేశం నిర్వహించారు. సౌమ్య మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ లిస్టును పోలింగ్ బూత్ ఏజెంట్ క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు. ఒక్క ఛాన్స్ మాయతో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. నందిగామ పట్టణ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కత్తురోజు శ్రీనివాస చారిని నియమించారు.

నందిగామ ఆర్‌డిఒగా పి.సాయి బాబా

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా పి.సాయి బాబా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఆర్డీవో రవీంద్ర రావు గుంటూరు బదిలీ అయ్యారు. నూతన ఆర్డీవోను నందిగామ తహశీల్దార్ నరసింహారావు, వీరులపాడు తహశీల్దారు నాయిక్‌లు, ఆఫీసు సిబ్బంది సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతుం దన్నారు. నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో కాలుష్యం వెద జల్లే ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏపి సిఆర్‌డిఏ నుండి బదిలీపై నందిగామ ఆర్‌డిఒగా వచ్చినట్లు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

భూమిలో దాచిపెట్టిన మద్యం సీసాలు తీయిస్తున్న ఎసిపి, సిఐలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ శివారు అనాసాగరం గ్రామంలో తెలంగాణ మద్యం డంప్‌ను నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే నందిగామ శివారు అనాసాగరం గ్రామ సమీపంలో బెరేతుల నాగమణి అనే మహిళ నిర్మానుష్య ప్రాంతంలో భూమిలో సొరంగంలా గుంత తీసి ఆ గుంతలో తెలంగాణా మద్యం దాచి పెట్టారు. ఏసిపి జనార్ధన్ నాయుడు సిఐ హనీష్ తనిఖీలు జరపగా గ్రామ సమీపంలో పోలీసులకు దొరకకుండా ఉండేందుకు గుంత తవ్వి పెట్టినట్లు గుర్తించారు. తెలంగాణ మద్యం ఆంధ్రాలో అమ్ముకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఎసిపి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎసిపి జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ మద్యం తీసుకొచ్చి ఆంధ్రాలో అధిక ధరలకు అమ్ముతున్న వారిపై ఇప్పటికే 65 చోట్ల రైడ్స్ చేశామని తెలిపారు.

ఉచిత టాలీ కోర్సు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ టాలీ కోర్సును ఉచితంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈల్ల రవి బుధవారం తెలిపారు. మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. ఈ నెల రెండో తేదీ నుండి కళాశాలలో ఆసక్తిగల వారు తమ పేరును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ 6వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. వివరాలకు 8247766718, 9182626686 నంబర్లను సంప్రదించాలన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న షేక్ నాగూర్

షేక్ నాగూర్‌కు నియామక పత్రం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన షేక్ నాగూర్‌కు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చేతులమీదుగా బుధవారం నియామక పత్రం అందజేశారు. షేక్ నాగూర్ ప్రధాన కార్యదర్శిగా నియమితులవటానికి సిఫార్సు చేసిన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రాంచంద్రావు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ మంత్రులు, సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరా రెడ్డి, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీలకు షేక్ నాగూర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబును కలిసిన జనసేన నాయకులు మహేష్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలు నుండి విడుదలై ఉండవల్లిలోని తన నివాసానికి వెళ్తున్న నేపథ్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కెనాల్ రోడ్ వినాయక గుడి వద్ద బుధవారం ఉదయం జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామ్, పశ్చిమ జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైని కులు చంద్రబాబుకు మద్దతు పలికారు.

పేదలకోసమే అన్నక్యాంటీన్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదలకు తెలుగుదేశం మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా బుధవారం అన్నదానం జరిగింది. వన్‌టౌన్‌లోని 37వ డివిజన్‌లోని రమణయ్య కూల్‌డ్రింక్ షాప్ వద్ద పెద్దసంఖ్యలో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), గణపా రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చీపుళ్ల వెంకటేశ్వర రావు, ఈగల సాంబ, సోమి వెంకటేశ్వర్లు, అల్లాడ మురళి, అమరా మురళి పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ఉమ్మడి వెంకటేశ్వరరావు, గణపా రాము

అక్రమ తవ్వకాలకు అంతేలేదు..

- అడ్డగోలుగా గ్రావెల్ తవ్వుతున్నా కన్నెత్తి చూడని మైనింగ్ అధికారులు
- ప్రముఖుల అండతో దోపిడి

అక్రమంగా తవ్వుతున్న గ్రావెల్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్, పురుషోత్తపట్నం, కొండపావులూరు గ్రామాల పరిధిలో ఉన్న కొండల్లో అక్రమ క్వారీ తవ్వకాలకు అడ్డే లేకుండా పోతుంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది బడాబాబులు పాలిట క్వారీ రబ్బీసు కాసుల వర్షం కురిపిస్తుంది. ప్రభుత్వ అధికారుల అండదండలతో ఈ అక్రమ మట్టి తవ్వకాలు యధేచ్ఛగా జరిగిపోతున్నాయని స్థానిక రైతులు చెబుతున్నారు. ముస్తాబాద చెరువుకు వెళ్లే రోడ్డుకు మలుపులో గత వారం రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ అక్రమ తవ్వకాలు నిరాటంకంగా జరిగిపోతున్నాయి. రాత్రి వేళల్లో ప్రొక్లెన్ పెట్టి గ్రావెల్ తవ్వేస్తున్నారు. పగటిపూట యంత్రం తీసుకువెళ్లి పక్కనే ఉన్న పొలాల్లో పెట్టేస్తున్నారు. ఈ తవ్వ కాలకు అనుమతులు లేవు అని మైనింగ్ అధికారులు చెబుతున్నా గాని రబ్బీస్ యదేచ్ఛగా తరలిపోతుంటే చర్యలు తీసుకునే నాధుడే కరువయ్యాడు. అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మళ్ళీ దొంగలను సమర్థిస్తూ వారిని వెనకేసుకురావడం కోసం మెరుపు. అనుమతులు కొరకు దరఖాస్తు చేసుకున్నారని అందుకే రబ్బీస్ తరలిస్తున్నారని చెప్పడం ఆశ్చర్యాన్ని గురి చేస్తోందని చుట్టుపక్కల ఉన్న రైతులు అంటున్నారు. శాఖాపరమైన అనుమతులు మంజూరు కాకుండానే దరఖాస్తు చేసుకోగానే కొండపై యంత్రాలు పెట్టి గ్రావెల్ ను తరలించుకోవచ్చని చెప్పడం విడ్డూరంగా ఉంది . కోట్లాది విలువైన ఎర్ర బంగారం ఇప్పటికే అక్రమార్కుల పాలైన విషయం అందరికీ తెలిసినదే . అయినా ప్రభుత్వం చూసి చూడనట్లుగా వదిలివేయడు విచారించదగిన విషయం. సంబంధిత శాఖ అధికారి కూడా పర్యవేక్షణ లేకుండా పోయింది.అక్రమార్కులకు మట్టిని అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారని వాదన ఉంది. గ్రావెల్ దొంగలకు ప్రభుత్వమే దారులు తెరిచినట్లుగా ఈ వ్యవహారం ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ప్రాంతంలో గత రెండు నెలలుగా ఈ క్వారీ తవ్వకాలు జరుగుతున్నాయని, జగన్ ఇళ్ళ పేరుతో దర్జాగా ప్రైవేటు స్థలాలకు రబ్బీసును తరలించకపోయి దండిగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తవ్వకం దారులు గ్రామాల పరిధిలోని

గ్రావెల్ తవ్వకాలతో చేసిన దృశ్యం

రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసుకుం టున్నారని విమర్శ ఉంది. నెలవారీగా వారికి మామూలు ఇచ్చి దర్జాగా కొండలు కొట్టేస్తున్నారు. ఈ విషయమై ఓ గ్రామస్థాయి అధికారికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. ఇంకో అధికారిని అడిగితే అనుమతుల గురించి మాకు ఏం తెలియదు అన్నట్టు మాట్లాడారు. ముస్తాబాద్ గ్రామంలోని అధికారి మండల స్థాయి అధికారులను గుప్పెట్లో పెట్టుకుని అక్రమాలను ప్రోత్సహిస్తున్నాడనే వాదన ఉంది. ఇప్పటికైనా ఈ గ్రావెల్ దొంగలపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ అక్రమ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

కేంద్రీయ విద్యాలయం విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ప్రతిష్టాత్మక జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్కు మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ఎంపికయ్యారని విద్యాలయ ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ తెలిపారు. స్థానిక కేంద్రీయ విద్యాలయ లో బుధవారం విజేతలను ఆయన అభినందించారు. విశాఖపట్నం శ్రీ విజయనగర్ కేంద్రీయ విద్యాలయ 1 లో అక్టోబర్ 31వ తేదీన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాంతీయ స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పాఠశాల ఏడో తరగతి విద్యార్థులు ఆర్. హర్షిత, పి రితికలు సైన్స్ ఉపాధ్యాయిని కె సాహిత్య పర్యవేక్షణలో విద్యార్థుల్లో

చరవాణి వాడకం తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుటకు, పెరట్లో సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తుల పెంపకం అనే అంశంపై చేసిన ప్రాజెక్టును జాతీయస్థాయి సైన్స్ కాంగ్రెస్ కు ఎంపిక చేశారు. దీంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : వైఎస్ఆర్ బీమా పథకం పేదలకు అండగా నిలుస్తోందని వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా అన్నారు. చల్లపల్లి మండలం వక్కల గడ్డకు చెందిన లంకా శ్రీను

సాయం అందిస్తున్న దృశ్యం

కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద సెప్టెంబర్ 28న జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. మతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం కింద రూ.5లక్షలు ఆర్థిక సహాయం మంజూరు అయింది. ఈ మేరకు తక్షణ సహాయం రూ.10వేలను మతుని భార్య లంకా వాణికి బుధవారం వక్కలగడ్డ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉమా అందచేశారు. పంచాయతీ ఈఓ సీహెచ్ కిరణ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి ఏడుకొండలు పాల్గొన్నారు.

కూచిపూడిలో 'చిద్విలాసిని'

- సుమారు 45కి పైగా ప్రదర్శనలు
- నర్తన సౌందర్య లహరి పురస్కారం

ప్రజాశక్తి-గన్నవరం : జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే కోరిక... అందరిలో ఒకరుగా కాకుండా ఒకరే అందరికీ అనేలా ఉండాలనే తపన.. దానికోసం నిరంతరం శ్రమించడం.. అలవాటుగా చేసుకొని చిన్న వయసులోనే నాట్య కళలో రాణిస్తూ రాష్ట్రస్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఓ బాలిక కథ ఇది. ఆ బాలిక పేరు..రామినేని చిద్విలాసిని, తండ్రి.. రామినేని రవిబాబు. ఆయన ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకుడు. ఊరు..సావరగూడెం. విషయంలోకి.. వెళితే...కూచిపూడి నృత్యంలో చిన్న వయస్సులోనే తన ప్రతిభతో ప్రశంసలు అందుకుంటోంది రామినేని చిద్విలాసిని. కృష్ణా జిల్లా గన్న వరం మండలం సావరగూడెం గ్రామానికి చెందిన రామినేని రవిబాబు, ప్రసన్నదేవి దంపతుల కుమార్తె. గన్నవరం జెడ్పీ బాలికల హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న చిన్నారి, కూచిపూడి నాట్య గురువు వనజా చంద్రశేఖర్ వద్ద గడచిన మూడే ళ్లుగా శిక్షణ పొందింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అనేక వేదికలపైన, రాష్ట్రంలోనూ తన నాట్యంతో పండిత, పామరుల ప్రశంసలు అందు కుంటుంది.

కళావేదికలపై ప్రశంసల జల్లు : రాష్ట్రంలో అనేక కళావేదికలపై ప్రదర్శనలు ఇచ్చింది. ఇటీవల రాజమండ్రి శ్రీ లలిత కళా నత్యనికేతన్ ఆధ్వర్యంలో పోటీల్లో నర్తన సౌందర్య లహరి పురస్కారం సాధించింది. విజయవాడ సిద్ధార్థ ఆడి టోరియంలో అమరావతి బాలోత్సవంలో పాల్గొని పురస్కారాలు పొందింది. ప్రజా నాట్య మండలి పదో రాష్ట్ర మహాసభల్లో కళా ప్రదర్శన జ్ఞాపిక, గన్న వరం బాలోత్సవంలో ఫ్రెండ్స్ క్లాసికల్ డ్యాన్స్ సోలో పోటీల్లో తతీయ బహుమతి, శ్రీ కాశీవిశాలాక్షి అన్న పూర్ణ సహిత విశ్వేశ్వరస్వామి దేవస్థానం వేదికపై, విజయవాడ హర్ష క్రియేషన్స్ నాలుగో వార్షికో త్సవంలో, ప్రజా నాట్య మండలి శివ తాలె లిల్లీయలో కళా సాంస్కృతిక వేదికపై, యనమదల కుదురు శివరాత్రి కళావేదికపై, సావర గూడెంలో కూచిపూడి నత్యో త్సవంలో ప్రతిభ చాటింది. ఇప్పటి వరకూ 45కి పైగా ప్రదర్శనలు ఇచ్చి శభాష్ అనిపించుకుంది. విజయ వాడ సిద్ధార్థ ఆడిటోరి యంలో, కేబీఎన్ కళాశాలలో జాషువ సాంస్కృతిక వేదిక, ఉగాది సాంస్కృతిక ఉత్సవాల్లో మెమెంటోలు, ప్రశంసా పత్రాలు కైవశం చేసుకుంది.

కళలో తండ్రిని మించి వారసత్వంగా : చిద్విలాసిని తండ్రి రవిబాబు ప్రజానాట్య మండలి కళాకారుడిగా

మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరావు చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న బాలిక

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రద ర్శనలు ఇచ్చారు. ఆయన ప్రోత్సాహంతో తల్లి ప్రసన్న దేవి సాయంతో చిన్న వయస్సులోనే ప్రశం సలు పొందుతోంది.

అభినందన సత్కారాలు చూస్తే : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, అంతర్జా తీయ జాన పద గాయకుడు దామోదర గణపతిరావు, చిద్వి లాసినిని ఘనంగా సత్క రించారు. సినిమా నటులు అజయ్ ఘోష్, కష్ణశ్వరరావు, ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారులు చిద్విలాసిని ప్రతిభను మెచ్చుకుని సత్కరించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఆర్థిక శాస్త్ర నిపుణుడు గన్నె వెంకట్రావు చిన్నారి ప్రతిభను కొని యాడారు. కూచిపూడి నాట్యంలో మరెంతో కీర్తి ప్రతిష్టలు సాధించాలని పలువురు కళావేదికలపై చిద్విలాసినిని దీవించారు. కళాకారులు, అధికారులు నుంచి తన కుమా ర్తెకు వస్తున్న ప్రశంసలు చూస్తుంటే ఎంతో సంతోషం కలుగుతుందని తండ్రి రవిబాబు చెబుతున్నారు. తనకు కళల ఎడల ఉన్న ప్రేమ, ఇష్టంను కుమార్తె ద్వారా తీర్చుకుంటున్నట్లు వివరించారు.

నాట్య కళా పీఠంలో గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం స్టూడెంట్స్

కూచిపూడి నాట్యం అజరామరం

- పంజాబ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రశంస

ప్రజాశక్తి - మొవ్వ : భారతదేశంలోని శాస్త్రీయ నృత్యాలలో నేటికీ నవ్యత చెడకుండా ప్రజాధరణపొందుతున్న కూచిపూడి నాట్యం అజరామరమని పంజాబ్ కు చెందిన గురునానక్ దేవ్ విశ్వ విద్యాలయం అధ్యాపకులు, ఆర్కిటెక్ విద్యార్థులు కొనియాడారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్లబ్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్(విజయవాడ) సారథ్యంలో పంజాబ్ రాష్ట్రంలోని గురునానక్ దేవ్ యూనివర్సిటీ,(అమ్రిస్టార్) విద్యార్థిని విద్యార్థులు టీం లీడర్ జయేశ్ కుమార్ భాగవత్,డాక్టర్ గోపాల్ జోష్రీ, డాక్టర్ కిరణ్ సంధ్ నేతృత్వంలో స్టూడెంట్స్ ఎక్సేంజ్ ప్రోగ్రాం లో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో మూడు రోజులు చారిత్రక ప్రదేశాలు తిలకించేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా బుధవారం కృష్ణా జిల్లా కూచిపూడి లో కూచిపూడి నాట్యాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ద్వారా నాటి నేటి నాట్యాచార్యుల జీవిత సంగ్రహాలను సేకరించారు. అలాగే ఎం పి ఏ విద్యార్థుల నాట్య ప్రదర్శనలను తిలకించారు. నాట్య అధ్యాపకులు డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థినిలు పలు అంశాలు ప్రదర్శించగా మదంగంపై పసుమర్తి హరినాథ శాస్త్రి సహకరించారు. ఈ సందర్భంగా వారు భారతదేశంలో గల కళలను గూర్చి తెలుసుకొని కూచిపూడి నాట్య విశిష్టతను కొనియాడారు. వీరందరూ కళాపీఠంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం వేడుకలలో సైతం పాల్గొన్నారు.

నేడు డయాలసిస్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఏర్పాటుచేసిన ఆరు పడకల డయాలసిస్ సెంటర్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గురువారం ప్రారంభించ నున్నట్లు వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ జయ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్యశాలలో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్ తో పాటు అవుట్ పేషెంట్ భవనాన్ని కూడా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో మంత్రి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారని సూపర్డెంట్ చెప్పారు.

ఖోఖో జట్టుకు ఎంపిక పట్ల హర్షం

ప్రజాశక్తి-గుడివాడ : నూరు శాతం పిల్లలు ప్రతిరోజు హాజరై విధంగా పాఠశాల చర్యలు తీసుకోవాలని, హాజరైన పిల్లలందరూ జగనన్న గోరుముద్ద తీసుకునేలా చక్కటి ప్రణాళికను రూపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్పిఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఖో-ఖో క్రీడలో విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. జూనియర్ నేషనల్ ఖో-ఖో జట్టుకు ఎంపికైన తిమోతిని అభినందించారు. అనంతరం గుడివాడ అర్బన్, రూరల్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుడివాడ ఉప విద్యా శాఖ అధికారి ఐ. పద్మ రాణి, డిసిఇబి సెక్రెటరీ షేక్ జాన్ సాహెబ్, గుడివాడ మండల ఉప విద్యాశాఖ అధికారులు విజయ్, బాలాజీ, ఆప్ కాస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఖో-ఖో క్రీడాకారుడిని అభినందిస్తున్న డిఇవో తాహెరా సుల్తానా

8 నుండి జిల్లా జైలు ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా కారాగారంలో పొరుగు సేవల ద్వారా భర్తీ చేయనున్న ఉద్యోగులకు అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు, టెస్టులు నిర్వహిస్తామని, అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీల్లో ఇంటర్వ్యూలకు తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని జిల్లా కారాగారంలో డ్రైవర్, స్వీపర్, మేల్ నర్సింగ్ ఆర్డర్లీ ఎలక్ట్రిషన్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. డ్రైవర్ పోస్టు భర్తీకి ఈనెల 8న ఉదయం 10.30 గంటలకు గన్నవరం రీజనల్ ట్రైన్స్‌పోర్ట్ కార్యాలయంలో డ్రైవింగ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. స్వీపర్ ఉద్యోగ అభ్యర్థులు వరుస సంఖ్య 1 నుండి 43 వరకు గల వారు ఈనెల 14న, వరస సంఖ్య 44 నుండి 86 వరకు గల అభ్యర్థులు 15న, మేల్ నర్సింగ్ ఆర్డర్లీ ఉద్యోగానికి అభ్యర్థులు ఈనెల 17న, ఎలక్ట్రిషన్ ఉద్యోగ అభ్యర్థులు ఈనెల 18న విజయవాడ జిల్లా జైలు పర్యవేక్షణధికారి వారి కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

అంగన్వాడీ సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి జి.ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్, మైలవరం, చిల్లకల్లు, నందిగామ, తిరువూరు పరిధిలో రెండు అంగన్వాడి కార్యకర్త పోస్టులు, 61 అంగన్వాడీ సహాయకుల పోస్టులను రోస్టర్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 21 ఏళ్ళ నిండి 35 ఏళ్లలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, స్థానిక వివాహిత మహిళాలైన వారికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉందని తెలిపారు. అభ్యర్థులు ఈనెల10వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు సంబంధిత ఐసిడిఎస్ కార్యాలయ అధికారులను సంప్రదించాలని కోరారు.

సజావుగా ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : భారత ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్‌టీఆర్ జిల్లాలో ఈవీఎం, వీవీప్యాట్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ), ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియలు సజావుగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ప్రతి వారం నిర్వహించే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని కలెక్టర్ డిల్లీరావు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్.. ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియలో పురోగతి, ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా ప్రదర్శించిన ముసాయిదా ఓటర్ల జాబితా, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, ప్రత్యేక ప్రచార తేదీలు తదితరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఈసమావేశంలోఈ సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డివి.కృష్ణ (సిపిఎం), శివరామ్‌ప్రసాద్ (టిడిపి), ఆంజనేయరెడ్డి (వైసిపి) తదితర నాయకులతో పాటు డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు, సిపిఎం ప్రతినిధి డివి.కృష్ణ తదితరులు

పొట్టి శ్రీరాములును స్ఫూర్తిగా తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రజలకు పిలుపునిచ్చారు. 68వ రాష్ట్రఅవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డిల్లీరావు జాతీయ పతాకాన్ని అవిష్కరించి గౌరవ వందనం చేశారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌వోఎస్ వి.నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ పాషా, కలెక్టరేట్ సూరింటెండెంట్లు సిహెచ్ దుర్గాప్రసాద్, యం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సిపి కార్యాలయంలో...

పోలీసు కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలో నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా తదితరులు పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి సిపి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌బి ఎడిసిపి సి.హెచ్ లక్ష్మీపతి, సిఎస్‌బి ఎసిపి కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్, సిసిఆర్‌బి ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఆ రంగారావు, హెడ్ క్వార్టర్ ఎసిపి చెంచి రెడ్డి పాల్గొన్నారు.

విఎంసిలో పొట్టి శ్రీరాములుకు నివాళి

నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అడిషనల్ కమిషనర్ (జనరల్) కే.శకుంతల పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రోహిణి, మేనేజర్ బి.శ్రీనివాసరావు, వివిధ శాఖాధిపతులు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు నివాళి

గవర్నర్ పేట ఎంజి రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఉమ్మడి కష్ణ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ తదితరులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి పాల్గొన్నారు. సత్యనారాయణపురంలోని చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అజిత్ సింగ్ నగర్‌లోని ఎంకె బేగ్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో హెచ్‌ఎం ఎమ్.ఎస్.ఇమామ్ బాషా తదితరులు నివాళులర్పించారు. 59వ డివిజన్ లెనిన్ సెంటర్‌లోని భార్గవ ఎంటర్ప్రైసెస్ అధినేత గోపి, పౌర సంక్షేమ సంఘం 59 వ డివిజన్ కారదర్శి అవనిగడ్డ పున్నారావు నివాళి అర్పించారు.

ఎపిసిఆర్‌డిఒ ప్లాట్ల ఈ - వేలం

నవంబరు 30 వరకు దరఖాస్తుల గడువు పొడిగింపు

కమిషనర్ వివేక్ యాదవ్ వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ : సామాన్యులకు సైతం స్థిరాస్తిని ఒనగూర్చుకునే బహత్తర ఆలోచనకు ఎపిసిఆర్‌డిఎ శ్రీకారం చుట్టిందని, తమకు చెందిన నాలుగు టౌన్‌షిప్‌లలోని ప్లాట్లను ప్రజలకు ఆశాజనకమైన ధరలకే అందించటంతోపాటు సులభతర వాయిదా పద్ధతుల్లో కొనుగోలు చేసుకునే విధానాన్ని మరింత చేరువ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివద్ధి ప్రాధికార సంస్థ (ఎపిసిఆర్‌డిఎ) కమిషనర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 30వ తేదీ వరకు గడువు పొండిగించినట్లు తెలిపారు. కొనుగోలుదారులు ఈ-వేలంలో పాల్గొనే ప్రక్రియ సరళంగా ఉండాలని, చరవాణి ఓటీపీ ద్వారా ప్లాట్లు నమోదు చేసుకునే సులువైన సాంకేతిక పద్ధతులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని నాలుగు టౌన్షిప్లలో సౌకర్యాలతో కూడిన ప్లాట్ల వివరాలు, తగ్గించిన ధరలను ప్రభుత్వ కొనుగోలు పోర్టల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. విజయవాడ పాయకాపురం టౌన్షిప్, తాడేపల్లి-మంగళగిరి కార్పొరేషన్ పరిధిలో అమరావతి టౌన్‌షిప్, తెనాలి చెంచుపేట టౌన్షిప్, ఇబ్రహీంపట్నం ట్రక్కు టెర్మినల్ టౌన్షిప్ల వాణిజ్యపరంగా అభివద్ధి చెందుతున్న ప్రాంతాల్లో 415 నివాస/వాణిజ్య సౌకర్యాలతో కూడిన 18 లాట్లలోని ప్లాట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మంగళగిరి ఎంఐజీ లే అవుట్లో 200, 240 చదరపు గజాల ప్లాట్లు ఉన్నాయని వివరించారు. ప్లాటు ధర చదరపు గజానికి రూ.17,499గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈవేలం దరఖాస్తులు కొనుగోలు పోర్టల్ https://konugolu.ap.gov.in ఎపిసిఆర్‌డిఎ https://crda.ap.gov.in లో నవంబరు ఒకటో తేదీ నుండి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వెబ్సైట్ ద్వారా ఈనెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. డిసెంబరు 11వ తేదీ ఉదయం 11 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈవేలం నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు 0866 - 2527124 ఫోను నెంబరులో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

మతిస్థిమితంలేని యువతిపై సామూహిక అత్యాచారం

(మొదటి పేజీ తరువాయి)

ఆమెపై అదే గ్రామానికి చెందిన అప్పటికే పెళ్లయిన ఆరుగురు యువకులు కొన్ని నెలలుగా అత్యాచారం చేస్తున్నారు. నెల రోజుల క్రితం ఆమెకు తీవ్రమైన జ్వరం రావడంతో బాధితురాలి సోదరుడు సాయిబాబు తిరువూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యులు ఆమె ఆమె అరు నెలల గర్భవతిని చెప్పారు. అప్పుడు బాధితురాలు జరిగిన విషయం సోదరుడికి చెప్పడంతో విషయం వెలుగుచూసింది.

రాజీకి ప్రయత్నం

కొంత డబ్బులు ఇప్పించి కేసు లేకుండా చేసుకుంటామని బాధిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన యువకులకు చెందిన పలువురు పెద్దలు పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలిసింది. అయితే విషయం బయటకు పొక్కడంతో ఎట్టకేలకు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

సిపిఎం బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

పెనమలూరు :. ఈనెల 15న జరిగే సిపిఎం ప్రజారక్షణ బేరీ బహిరంగ సభ గోడపత్రికలను బుధవారం పెనమలూరు మండలం యనమలకుదురులోని కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవనంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి 15న విజయవాడ సింగ్‌నగర్ లో మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు ఎస్‌కె.మస్తాన్‌వలి, ఎ.శ్రీనివాసరావు, పి.లక్ష్మీనారాయణ. సిహెచ్.భవాని, పి రామయ్య పాల్గొన్నారు

దస్తావేజులు పోయినవి

కోట పద్మావతి భర్త: సంగమేశ్వర్ రాంబాబు, డోర్ నెంబర్: 120, వీధి నెంబర్ A00MPC, ముక్కపాటి కాలనీ, నందిగామ, ఎన్టీఆర్ జిల్లా దస్తావేజు నెంబర్: 2842/2000 ఇంటి నుండి గాంధీ సెంటర్ కు జిరాక్స్ తీసుకునేందుకు ఆటోలో వెళుచుండగా మార్గమధ్యము లో పోయినది. తిరిగి ఎంత వెతికినను దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

కోట పద్మావతి
W/o సంగమేశ్వర్ రాంబాబు
సెల్ నెం: **8897737965**

PASSPORT MISSING

I k.Bala koti s/o Nagabhushanam lost my passport in vuyyuru in traveling on 14-10-23, passport no.Z1066940 wide file no.HYDA09829699, Which was issued in 1998.If any one founds it, it may be handover to me directly in door no.7-341-1, Gemini school, vuyyuru-521165. or can be handed over to vuyyuru town police station.

దస్తావేజులు పోయినవి

మైలవరం మండలం, వెల్వడం గ్రామానికి చెందిన దిరిశనపు జమలమ్మ భర్త బాబూరావు(లేటు) నాకు వెల్వడం గ్రామంలో రిజిష్టరు దఖలు **దస్తావేజు నెం.636/2014** ద్వారా వెల్వడం గ్రామ ఆర్.యస్.నెం.410/3ఎ1ఎ లో చ.గ.94.44లు ఖాళీ నివేశన స్థలము కలదు. సదరు ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ నిమిత్తం మైలవరం నుండి విజయవాడ వెళు చుండగా మార్గం మధ్యలో దస్తావేజు పోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. దొరికిన వారు ఈ చిరునామాకు తెలుపగలరు.

దిరిశనపు జమలమ్మ, భర్త.బాబూరావు(లేటు),
వెల్వడం గ్రామం, మైలవరం మండలం,
ఎన్.టి.ఆర్ జిల్లా, సెల్.నెం.7287895177.

CHANGE OF NAME

I **MOHAMMAD ISMAIL** (Old Name), S/o **MOHAMMED KHALEELUDDIN** resident of D.no : 8-118A ,Katuru Road, Near MK Matching Center, Vuyyuru , Krishna-521165,Andhra Prades. I have changed my name as **MOHAMMED ISAMIL**(Nea Name) S/o **MOHAMMED KHALEELUDDIN**,Hereafter my name is know as **MOHAMMED ISMAIL**(New Name) S/o **MOHAMMED KHALEELUDDIN.**

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.265/2020 ఇన్ ఎ.ఎస్.నెం.45/2020

మరకారెడ్డి ముత్తారెడ్డి ...పిటీషనర్/అప్పిలెంట్
మరియు
1.మరకారెడ్డి సాంబిరెడ్డి (డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
టు
ఆర్.3: దాసరి నాగేశ్వరరావు, తండ్రి అంజయ్య, డోర్.నెం.29-13-108, కోదండరామిరెడ్డి వీధి, గవర్నరుపేట, విజయవాడ.
ఆర్.5: మరకారెడ్డి వనజ, తండ్రి లేట్ సాంబిరెడ్డి, నున్న(పోస్ట్), విజయవాడ రూరల్.

పై నెంబరు ఐ.ఎ.నెం.265/2020 ఇన్ ఎ.ఎస్.నెం.45/2020 నందు 3, 5 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందున మీకు నోటీసులు ప్రజాశక్తి పేపరు ప్రకటన ద్వారా పంపమని ఆర్డరు వేసి ది.7-11-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు 7-11-2023 వ తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీకోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా:7-11-2023
విజయవాడ,
ది.28-10-2023

వై.వి.హనుమంతరావు,
న్యాయవాది,
33-26-17, కస్తూరి బాయి పేట,
విజయవాడ-500010
సెల్:9866226486.

కోర్టు ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జడ్జి కోర్టులో I.A.No: 502/2021
In O.S No: 400/2014
బిట్వీన్ :-
సుంకర అనూష్.......... పిటీషనర్/ వాది
మరియు
పర్సా ఉమామహేశ్వరమ్మ (డెయిడ్) మరియు ఇతరులు..........రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

5వ రెస్పాడెంట్ : చింతల గిరి ప్రసాద్,తండ్రి లేటు శ్రీనివాసరావు, హిందు, వయస్సు **40**సం॥లు నివాసం డోర్ నెం: **16-6-5,** గుణదల, విజయవాడ.

8వ రెస్పాండెంట్: గంటా కాశీ అన్నపూర్ణ, భర్త : వెంకటేశ్వరరావు, డాటర్ ఆఫ్: పర్సా ఉమా మహేశ్వరమ్మ, నివాసం: జి-4, శాంతి అపార్టుమెంట్,డోర్ నెం: **6/3-578/7-6,**ఆనంద్ నగర్ , కాలనీ, ఖైరతాబాద్ , హైదరాబాద్.

పై నెంబరు దావా లోని I.A.నందు పిటీషనర్ మీపై పిటీషన్ దాఖలు చేయగా మీలో 5వ,8వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులకు శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకొనకుండా తిప్పిపంపిన కారణం చేత, ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేస్తూ పై రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం ది.**10-11-2023**నకు వాయిదా వేసినారు.సదరు 5వ,8వ రెస్పాడెంట్స్/ ప్రతివాదులు మీరు స్వయం గానీ, లేదా మీ తరుపున న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టు వారి ఎదుట ది.**10-11-2023** వ తేదిన ఉదయం గం॥ **10.30**ని॥లకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: **10-11-2023**
ఇట్లు: **యం. సురేష్**
పిటీషనర్ / వాది తరపు న్యాయవాది
రామా నగర్, విజయవాడ-3.

నోటీసు
మహారాజశ్రీ గౌరవ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టు, విజయవాడ వారు.
ఐ.ఎ.నెం.215/2023 ఇన్ ఓ.ఎస్.నెం.209/2017

బిట్వీన్:
1.భీమవరపు శివనాగేశ్వర రెడ్డి
2.భీమవరపు శ్రీదేవి ...పిటిషనర్లు/వాదులు
మరియు
1.చెరుకూరి ఊర్మిళారాణి, తండ్రి ఉప్పల పాటి భోగేశ్వరరావు, వయస్సు 67 సం॥లు, డోర్ నెం.9-185, కంకిపాడు గ్రామం, కృష్ణాజిల్లా.
2.దొప్పనపూడి భారతి, తల్లి గిరిజారాణి, వయస్సు 32 సం॥లు, డోర్ నెం.9-185, కంకిపాడు గ్రామం, కృష్ణా జిల్లా. ...రెస్పాండెట్స్/ప్రతివాదులు

పై పేర్కొనబడిన గౌరవనీయులైన కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది యేమనగా పై రెస్పాండెంట్స్/ప్రతివాదుల హాజరు నిమిత్తము గౌరవనీయులైన కోర్టు వారు ది.20-11-2023 వ తేదీనకు వాయిదా వేసి యున్నారు. కావున రెస్పాండెంట్స్/ప్రతివాదులు పై తేదీన ఉదయం 10-30 ని.లకు గౌరవనీయులైన కోర్టులో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఏజెంట్ల ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. లేని యెడల గౌరవనీయులైన కోర్టు వారు తదుపరి చర్యలు తీసుకొనుదురని తెలియజేయటమైనది.

//కోర్టు వారి అనుమతితో// ఇట్లు
కె.వి.ఎస్.సత్యనారాయణమూర్తి,
అడ్వకేట్,
వాదుల తరపు న్యాయవాది,
విజయవాడ.

IN THE COURT OF THE HON□BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
E.P.No. 126/2021
Arbitration Claim Petition No.211/2019

Between:
Margadarsi Chit Fund Pvt.Limited. Rep.by t□s Sr Manager cum Foreman Labbipet, Vijayawada-10. ...Decree Holder.
And
Mr.M.Naga Bhushanam & Others ...Judgement Debtors.

Judgement Debtor No.2
Mr.Kolakaluri Joseph Franklin, S/o.K.Joseph Judson, School Assistant (Maths), M.P.U.P.School, Dabbakupalli (P.O), Vatsavai Mandal, Krishna Dt.,

Please take R.48 Notice that the above said Execution Petition Filed by the Decree Holder for recovery of Rs.8,13,280/- with subsequent interest, costs, ets., posted to 29-11-2023 for your appearance. In case of your failure to appear before the Hon□ble Court at 10-30 A.M., on 29-11-2023 either in person or through an advocate failing which the matter will be decided exparte.

(By Court Order)

Vijayawada,
Dt.1-11-2023

Sunkara Rajendra Prasad,
Advocate For Decree Holder,
#33-14-2A, Kadiyalavari Street,
Seetarampuram,
Vijayawada-520002.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

మచిలీపట్నంలో మాట్లాడుతున్న కలెక్టర్

అవనిగడ్డలో...

పమిడిముక్కలలో..

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు బుధవారం జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కలెక్టరేట్లో జాతీయ జెండా ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ బి.సత్యనారాయణ సింగ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ కె రాంబాబు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం రవికుమార్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పిన్నింటి మహేష్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నజరానా డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవో ఎం వాణి, జడ్పీ సీఈవో జ్యోతి బసు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం 16వ డివిజన్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకష్ణ, 16 వ డివిజన్ కార్పొరేటర్ సుధాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయంలో అమరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, ఈవోపీఆర్డి అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పంచాయతీ ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవతరణ దినోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే రవితేజ, ఏ వీర కుమారి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని ఎండిఒ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి మండల అభివృద్ధి అధికారి విటల్ పాల్ పూలమాలలువేసి నివాళులర్పించారు. మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గురివిందపల్లి వంశీ, దినాయత్ అలీ, ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గడియారం స్తంభం సెంటర్లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ట్రెజరర్ కొప్ప రావూరి మల్లేశ్వరి సహకారంతో రిక్షా కార్మికులకు నెలవారి ఇచ్చే పెన్షన్ను అందజేశారు. అలాగే సంత రోడ్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ, పార్థసారథి, సింగంశెట్టి ఆదినారాయణ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జోసఫ్ మృతదేమానికి నివాళ్ళులర్పిస్తున్న వెనిగండ్ల రాము

జోసెఫ్ మృతికి నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : స్దానిక గుడ్‌మన్ పేటకు చెందిన గడ్డం జోసెఫ్ ప్రమాదవశాత్తు మరణించగా బుధవారం యువకుని మృతదేహానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గడ్డం జోసఫ్ మతదేహానికి వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము పూలమాలవేసి నివాళులర్పించారు. జోసఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా యిచ్చారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జార్ఖండ్‌లో ఎపి ఇంజనీర్‌కు సత్కారం

ప్రజాశక్తి-మైలవరం: జి కొండూరు మండలం జి కొండూరు గ్రామానికి చెందిన ప్రముఖ యువ ఇంజనీర్ మందా రాజానంద్‌కుమార్‌కు జార్ఖండ్ రాజధాని రాంచీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకష్ణన్ చేతుల మీదుగా ఘన సన్మానం నిర్వహించారు. జార?ండ్ రాష్ట్రంలో ఆ రాష్ట్ర అభివద్ధి కోసం పనిచేస్తున్న తెలుగు మాట్లాడే ఇంజనీర్లు అధికారులను, ఉద్యోగుల ను అక్కడి ప్రభుత్వం గుర్తించింది. ప్రముఖ ఇంజనీర్ మందా రాజానంద్ కుమార్ ను గాఎంపిక చేసింది.ఆ రాష్ట్ర లోని ప్రముఖ మెకాన్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీలో జనరల్ మేనేజర్ గా రాజానంథ్ కుమార్ గత కొన్ని ఏళ్లు గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ సంస్థ అభివద్ధి పథంలో నడవడం కోసం ఆయన అహర్నిశలు శ్రమిస్తూ ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. అక్కడి ప్రభుత్వం రాజానంద్ కుమార్ చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ తెలుగు ఇంజనీర్ గా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రాజానంద్ కుమార్ తో పాటు మరో ఇద్దరు తెలుగు వ్యక్తులకు గవర్నర్ చేతుల మీదుగా ఘన సన్మానం నిర్వహించి, దుశా లువా కప్పి ప్రశంస పత్రాన్ని

రాజానంద్ కుమార్‌ను సన్మానిస్తున్న జార్ఖండ్ గవర్నర్

అందజేశారు. సన్మాన గ్రహీతలు చేస్తున్న సేవలు ఝార?ండ్ రాష్ట్రానికి శుభసూచకమని గవర్నర్ సిపి రాధాకష్ణన్ కొనియాడారు. అవార్డు గ్రహీత మంద రాజానంద్ కుమార్, జి కొండూరు గ్రామవాసి కావడం గమనార్హం. అతనినీ జార?ండ్ రాష్ట్ర గవర్నర్ సన్మానించడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రాజు బట్టపర్తి ,వైకాపా నాయకులు మంద నాగ భూషణం, కాంతయ్య ,బట్టపర్తి శేఖర్ బాబు,ఎం ఆర్ కె ఫ్రెండ్స్ సర్కిల్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

స్టాల్‌లో చేనేత వస్త్రాలు చూపిస్తున్న దృశ్యం

చేనేత వస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక చేనేత కార్మికుల తయారు చేసిన చీరలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని చల్లపల్లి వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీ మధు తెలిపారు. రాష్ట్ర హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీనగర్ సత్య సాయి నిగమాగమమ్ భవనంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 27నుంచి నవంబర్ రెండవ తేదీ వరకూ జరిగే ఈ ప్రదర్శనలో చల్లపల్లి నుంచి చల్లపల్లి వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారన్నారు. ఈ ప్రదర్శనలో చల్లపల్లికి చెందిన చేనేత కార్మికులు తయారు చేసిన చీరలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నట్లు వివరించారు.

చంద్రబాబుకు స్వాగతం పలకడం పట్ల హర్షం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుండి ఉండవల్లి తన నివాసానికి వెళ్తున్న క్రమంలో మంగళవారం రాత్రి చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు దారి పొడవునా టిడిపి కుటుంబ సభ్యులు బ్రహ్మరథం పట్టారని టిడిపి మండలం అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్ధరాత్రి 1 గంట వరకు వేచి ఉండి చంద్రబాబుకు అఖండ స్వాగతం పలకడం పట్ల రాజేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, బాపులపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు వడ్డీ శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎలిజబెత్ రాణి

విద్యార్థులకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : చలికాలంలో సోషల్ వెల్ఫర్ హాస్టల్ విద్యార్థులకు రగ్గులు ప్రభుత్వం పంపిణీ చేయటం హర్షణీయం అని గన్నవరం జెడ్పీటీసీ సభ్యు రాలు ఎలిజబెత్ రాణి అన్నారు. బుధవారం ఆమె హాస్టల్ ను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఈద పద్మ, కునపరెడ్డి రజినీ పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : స్దానిక కామ్రేడ్ సుందరయ్య భవన్‌లో బుధవారం ప్రజారక్షణ బేరీ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నీలం మురళీకష్ణారెడ్డి, ఐద్వా కార్యదర్శి పి రజిని, విద్యార్థి సంఘ నాయకులు సమీర్, కెవిపిఎస్ నాయకులు వేశపోగు యేషయ్య, వసంతరావు, పి.మహేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న నాయకులు

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఘంటసాల : జగన్మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన సామాజిక విప్లవం, సంక్షేమాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా గురువారం అవనిగడ్డలో నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ వైసీపీ యువనేత సింహాద్రి వికాస్ బుధవారం కొడాలిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ ఘంటసాల మండలం నుంచి అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు సమన్యాయం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వివక్ష తగదు : సర్పంచ్

ప్రజాశక్తి మోపిదేవి : గ్రామ ప్రథమ పౌరుడుగా ఎన్నికైన తనకు తెలియకుండా గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించడం బట్టి చూస్తే అధికార పక్షంలోనే అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మోపిదేవి మండలం ఉత్తర చిరువోలు లంక గ్రామ సర్పంచ్ చింత శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తన స్వగహంలో శ్రీనివాసరావు పాత్రికేయులతో మాట్లాడారు. బిసి సర్పంచి నైనా తన పట్ల వివక్ష చూపటం సరికాదని అన్నారు. తన పంచాయితీ పరిధిలోని రెడ్రౌతూవారిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో తనకు తెలియకుండా, తన ప్రమేయం లేకుండా రోడ్డు నిర్మించడం పట్ల శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకే కాకుండా స్థానిక వార్డు మెంబర్ కు గాని, స్థానిక అధికారులకు గాని తెలియపరచకుండా రోడ్డు నిర్మించడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. బీసీ సర్పంచ్‌ననే చులకన భావంతోనే తనకు తెలియపరచకుండా రోడ్డు వేయటం పట్ల మండిపడ్డారు.

గుంటూరులో వికాస్ ఆస్పత్రి ప్రారంభం

- పాల్గొన్న మంత్రులు విడదల రజని, అంబటి రాంబాబు
- ఆత్మీయ వైద్యం అందించేందుకు కృషి : చైర్మన్ రామచంద్రరావు

వికాస్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ప్రారంభిస్తున్న మంత్రులు విడదల రజని,చ అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు కలెక్టరేట్ రోడ్డులో ఏర్పాటు చేసిన వికాస్ ఆస్పత్రిని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజనీ బుధవారం ప్రారంభించారు. పలు విభాగాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యేలు నంబూరు శంకరరావు, కరణం బలరాం, మద్దాలి గిరిధర్, డిప్యూటీ మేయర్ సజీల, మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వైసిపి అద్దంకి నాయకులు బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.రామాంజనేయులు, కార్పొరేటర్ కోవెలమూడి రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మచిలీపట్నం పోర్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్, వికాస్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ గల్లా రామచంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజనీ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో 100 పడకలతో ఆస్పత్రిని ప్రారంభించడం ముదావాహమని, ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అన్ని సౌకర్యాలతో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను మంత్రి రజనీ అభినందించారు. ప్రజలు వికాస్ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను పేదలకు అందించాలన్నారు. హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ గల్లా రామచంద్రరావు మాట్లాడుతూ గుంటూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తామని చెప్పారు. అసమాన ప్రతిభ కలిగిన వైద్యులు తమ అనుభవంతో రోగులకు మెరుగైన చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. హెల్త్ కేర్ రంగంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టడానికి వికాస్ హాస్పిటల్స్ అంకితభావంతో పని చేస్తుందన్నారు. మానవత్వంతో మహత్తర వైద్యం అందించడమే తమ లక్ష్యమన్నారు. వికాస్ హస్పిటల్స్ డైరెక్టర్లు డాక్టర్ సుధాకర్ కనుమూరి, డాక్టర్ సురేంద్ర నాగులపాటి, డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ నిహారిక తదితరులు మాట్లాడుతూ అపార నైపుణ్యం, అనుభవం కలిగిన డాక్టర్ల బృందం కేవలం మందులతోనే కాకుండా మనస్సుపెట్టి వైద్యం అందిస్తుందని చెప్పారు. రోగులకు ఆత్మీయతతో చికిత్సలు జరుగుతాయన్నారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందించడం వికాస్ హాస్పిటల్ ప్రత్యేకతన్నారు.

కెజిబివి విద్యార్థులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పాఠశాల విద్యాశాఖలో కెజిబివిలకు ప్రత్యేక స్థానం ఉందని, వాటిల్లో చదువుతన్న బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యత మనందరిదని సమగ్ర శిక్ష పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం విజయవాడలో

ఆంధ్రా లయోలా కాలేజీ 'ఎస్-జె ఎక్స్ లెన్స్ హాల్‌లో కేజీబీవీల్లో కొత్తగా నియామకం పొంది విధుల్లో చేరిన సీఆర్టీలు, పీజీటీలు, పీఈటీలకు శిక్షణ ఇచ్చేందుకు 108 మంది స్టేట్ రిసోర్సు పర్సన్లకు నాలుగు రోజుల శిక్షణలో భాగంగా మూడో రోజు బుధవారం సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ కేజీబీవీల్లో చదువుతున్న బాలికలు పేద, అనాథ, మైనార్టీ కుటుంబాల నుండి వచ్చి, తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నారని అన్నారు. వారిని సొంత పిల్లల్లా భావించి, వారిలో చదువుతో పాటు ఆటలు, సైన్స్ ప్రయోగాలు వంటి వాటిల్లో కూడా ప్రావీణ్యం పొందేలా తర్ఫీదునిస్తూ నైతిక విలువలు, నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి, కేజీబీవీ సెక్రటరీ డి.మధుసూదనరావు, ఇగ్నాస్ ఫెహల్ ఎడ్యుకేషన్ సంస్థ వ్యవస్థాపకులు శుక్లా, కేజీబీవీ జాయింట్ సెక్రటరీ ఎన్.గీత పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో నటరాజ్‌కు స్థానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి

నటరాజ్ జాతీయ స్కూల్ గేమ్స్‌లో పాల్గొనేందుకు రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్ తెలిపారు. జాతీయ క్రీడలకు ఎంపికైన నటరాజును కళాశాల కరస్పాండెంట్ బి.సరిత, కోచ్ గోపి, పిఇటి నాయక్ అభినందించారు. క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా జాతీయ క్రీడాపోటీలకు ఎంపికైన కళాశాల విద్యార్థి నటరాజ్‌కు ఈ నెల తొమ్మిది నుండి వైజాగ్‌లో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు కావలసిన ట్రైన్ టికెట్స్, రెండు వేల రూపాయలు విలువచేసే క్రీడా సామాగ్రిని కళాశాల తరపున అందిస్తున్నట్లు కరెస్పాండెంట్ బి.సరిత వివరించారు.

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రాష్ట్రంలో నెల రోజుల పాటు క్రీడా సంబరాలు జరగనున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. విజయవాడ దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో బుధవారం ఎపి సిఎం జగన్ యోనెక్స్ సన్ రైస్ ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో 3200 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పట్టి నుండి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటువంటి క్రీడా పోటీల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీయవచ్చన్నారు. బ్యాడ్మింటన్ రాష్ట్ర అధ్యక్షుడు ద్వారకానాథ్ మాట్లాడుతూ ఎప్పుడు అసోసియేషన్ మాత్రమే క్రీడా పోటీలు నిర్వహిస్తుందని, ఈ సారి ప్రభుత్వమే నేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, పరసా శ్రీనివాస్, ఎం.వంశీకృష్ణ, పి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు సజ్జల

పీడియాట్రిక్ ఆక్యూట్‌కు 'ఎఒఐ'లో చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

పీడియాట్రిక్ ఆక్యూట్ టి-లింఫోబ్లాస్టిక్ లుకేమియాకు అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో విజయవంతంగా చికిత్స నిర్వహించినట్లు హాస్పటల్ ఇన్‌ఛార్జి మహేంద్రరెడ్డి తెలిపారు. నగరంలోని ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల చిన్నారి తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న సమయంలో తమ హాస్పటల్‌లో విజయవంతంగా చికిత్సఅందించి రక్షించినట్లు తెలిపారు. ఈవయసు పిల్లలు సాదారణంగా 16 నుండి 20 కిలోల బరువు ఉండాలని కాని పిల్లవాడు కేవలం తొమ్మిది కిలోల బరువు మాత్రమే ఉన్నాడని తెలిపారు. హాస్పటల్‌లోని కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ రాంప్రహ్లాద్ మార్గదర్శకత్వంలో చిన్నారి పోషకాహార, శక్తివంతమైన ఆహార ప్రణాళికలో ఉంచినట్లు తెలిపారు. కీమోథెరపీ సమయంలో ఆచిన్నారి వివిధ రకాలైన ఇన్‌ఫెక్షన్లు ఎదుర్కొన్నాడని తెలిపారు. నిపుణులైన వైద్య ఆంకోలాజికల్ బృందం, అంకితమైన నర్సింగ్ సిబ్బంది కలిసి పనిచేశారన్నారు. చివరికి న్యూట్రోపెనిక్ సెప్సిస్ నుండి కోలుకోవడంతో చిన్నారి ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు నందగోపాలకృష్ణ ఎంపిక

ప్రజాశక్తి-వత్సవాయి

రాష్ట్రస్థాయి పోటీలకు మండల కేంద్రమైన వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం నందగోపాలకష్ణ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. గుడివాడలోని పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూల్లో కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈడి మార్కపుడి బాబురావు, ఉపాధ్యాయులు కాకాని శ్రీను తదితరులు విద్యార్థిని అభినందించారు.

సజీవ సాక్ష్యం 'ఛాయాచిత్రాలు'

- ఫొటోజర్నలిజం దినోత్సవ వేడుకల్లో వక్తలు
- పలువురు ఫొటోగ్రాఫర్లకు పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఎన్నో భావాల సజీవ సాక్ష్యం 'ఛాయాచిత్రం' అని, ఒక్క ఫోటోతో మనసులోని భావాలను తెలుసుకోవచ్చని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె.మన్మథరావు అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్ - ఫోటోగ్రఫీ అకాడమి ఆఫ్ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటో టోజర్నలిజం దినోత్సవ వేడుకలు బుధవారం సాయంత్రం నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జస్టిస్ మన్మథరావు ఫొటోగ్రాఫర్లకు అవార్డులను, పురస్కారాలను, మెమొంటోలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనస్సును హత్తుకునే భావాలను చెప్పగలిగేది ఒక్క ఫొటోగ్రఫీ మాత్రమేనని అన్నారు. ఫొటోగ్రాఫీలో ఉన్న సృజనత్మకతను వెలికితీయడంతో పాటు వారి ప్రతిభను తెలియచేసే ఉద్దేశంతో ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అవార్డులను అందచేయడం పట్ల నిర్వాహకులు టి.శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఫోటో గ్రఫీ అనేది ఒక తీపిగుర్తు అని, మధుర స్మృతులను తెలియచేస్తుందని అన్నారు. అలాగే ఇక్కడ ఎంతో మంది ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలను కూడిన ఎగ్జిబిషన్ చూస్తే ఫొటోగ్రాఫర్లు ఎంతో కళాత్మకంగా చిత్రించారని ఈసందర్భంగా వారిని అభినందించారు. ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఒకొక్కసారి మన కళ్ల ముందు ఉన్న అంశాలను మనం చూడలేమని అటువంటిది ఫొటోల ద్వారా ఫొటోగ్రాఫర్లు మనకు చూపిస్తున్నారని అన్నారు. ఫొటోగ్రాఫర్లలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు ఇతరులకు స్ఫూర్తి కావాలనే ఉద్దేశంతో ఫొటోగ్రఫీలో అవార్డులను అందచేయడం అభినందనీయమని అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రముఖులు టి.శ్రీనివాసరెడ్డికి సరైన గుర్తింపు రాలేదని అన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా శ్రీనివాసరెడ్డి ప్రతిభను గుర్తించి తగిన విధంగా ప్రోత్సహించాలన్నారు. అంతర్జాతీయ ప్రముఖ కళాకారుడు పద్మశ్రీ ఎస్.వి.రామారావు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు ముందుగానే ఆలోచించి వారి ఆలోచనలను మనకు ఫొటోల ద్వారా తెలియ చేస్తున్నారన్నారు. ఎన్నో భావాలను కెమేరాలో బంధించడంతో పాటు వారి ఆలోచనలలు ఇతరులకు తెలియచేసి వారికి ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. ఫొటోగ్రాఫర్లు వెయ్యి కళ్లతో చూసి చక్కటి ఫొటోను బందించి మనకు అందిస్తున్నారని ఈసందర్భంగా వారిని అభినందించారు. ఫొటోగ్రాఫర్లు చిత్రించిన చిత్రాలు కేవలం ప్రదర్శనలకే కాకుండా విద్యా సంస్థలు, ప్రముఖ ప్రాంతాలలో చిత్రాలను ప్రదర్శనగా ఉంచి యువతకు తెలియచేయాలన్నారు. ఈకార్యక్రమానికి జిఆర్‌కె అండ్ పోలవరపు సాంస్కృతిక సంస్థ అధినేత గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా, జ్యూరీ సభ్యులు డాక్టర్ జి.నరేంద్ర పాల్గొనగా అంతకుముందు వేదికపైకి అతిధులను నిర్వాహకులు టి.శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేంద్ర రచించిన నేను చూసిన విజయవాడ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరతం ఫొటో జర్నలిజంలో ప్రతిభ చూపిన ఫొటోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు.

పురస్కారం అందుకుంటున్న ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్ రాము

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.